ప్రజాశక్తి

సోమవారం 5 మే 2025



శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆట కట్టించుటకు ఆయా గ్రామాలలోని గ్రామస్తులు, గ్రామ పెద్దలతో యువతతో సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఆదివారం ఈ మేరకు ఎస్‌పి కార్యాలయం నుంచి పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య సూచనలతో, జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలతో భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపకల్పన చేశామన్నారు. అందులో భాగంగా ఆయా పరిధిలోని గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు, ఆస్థి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, గాంజా, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, మహిళలు మరియు బాలబాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

నెల్లూరు రూరల్‌లో అరుదైన రికార్డు..!

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అరుదైన రికార్డు నెలకొంది. రాష్ట్రంలో గల్లాపెట్టి ఖాళీగా ఉందని, నిధులు లేవని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే చెబుతున్నారు.. ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి 60 రోజుల కిందట ఒకే రోజు 105, తర్వాత వారంలో 339 పనులకు శంకుస్థాపన చేశారు. ఇదంతా జరిగేనా..నిధులు లేనిచోట ఇది సాధ్యమేనా అంటూ అందరూ పెదవివిరిచారు.. కాంట్రాక్టర్లుకు పాత బకాయిలున్నా కోటంరెడ్డిపై నమ్మకంతో కేవలం 60 రోజుల్లో 339 పనులను రూ 41 కోట్లతో పూర్తి చేశారు. రోడ్లు, డ్రైనేజీలు, కాలువులు సిద్ధమయ్యాయి. ఈ నెల 15న ఉదయం 9 గంటలకు 339 పనులను ఒకేసారి ప్రారంభిం చనున్నారు.. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్న వేళ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం నిధులు సమీకరించి పనులు పూర్తి చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి నారా లోకేష్ ఈ అరుదైన రికార్డు పట్ల అభినందనలు తెలిపారు.

- ❍60 రోజులు..339 పనులు.. రూ 41 కోట్లు
- ❍ఎంఎల్‌ఎ 'కోటంరెడ్డి' ప్రత్యేక చొరవ
- ❍15న ప్రారంభోత్సవాలు
- ❍నారా లోకేష్ అభినందనలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఏది చేసినా ప్రత్యేకమే.. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి విషయంలో నెల్లూరు నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. పురపాలకశాఖ మంత్రి పి. నారాయణ తన నియోజకవర్గంలో పార్కులు, రోడ్లు, ఇతర పనులు వేగంగా చేస్తున్నారు. ఇదే సమయంలో నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఒకే రోజు 105 పనులకు శంకుస్థాపన చేసి రికార్డు సృష్టించారు. మరో వారంలో రోడ్లు, కాలువులు, మంచినీటి పైప్‌లైను ఇలా పెద్ద ఎత్తున పనులకు శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వంలో చేసిన పనులకు ఇంకా బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఈ పనులు ఎవరు వచ్చి చేస్తారని ఆందరూ భావించారు. కేవలం కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మీద ఉన్న నమ్మకంగా రూ.41 కోట్ల పనులకు కేవలం 60 రోజుల్లో పూర్తి చేశారు. ఈనెల 15న ఉదయం 9 గంటలకు ప్రజలు, పార్టీ నాయకులు చేత ప్రారంభించనున్నారు. ఇంత పెద్ద ఎత్తున నియోజకవర్గంలో పనులు చేపట్టడం పట్ల ప్రజల్లోనూ ఆనందం వ్యక్తమవుతోంది.

రూ. 231 కోట్లతో పనులు..!

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రూ 41 కోట్లేకాకుండా పది నెలల్లో రూ 231 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. మున్సిపాలిటీ నుంచి రావాల్సిన నిధులు రాబట్టడం తోపాటు,ఇతర శాఖల నుంచి పెద్ద ఎత్తున నిధుల సమీకరించినట్లు తెలిసింది. నెల్లూరు మున్సి పాలిటీ నుంచి 26 డివిజన్లుకు సంబంధించి 538 పనులకు రూ 92 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఆర్అండ్‌బి కింద 7 పనులకు రూ 17 కోట్లు, పిఆర్, ఆర్‌డబ్లుఎస్ 87 పనులకు రూ 9.22 కోట్లు, ఎంపి నిధుల నుంచి 10 పనులకు రూ 1.1 సోషల్ వెల్ఫేర్ రూ 80 లక్షలు, ఇరిగేషన్ రూ 5 కోట్లు, బారాషాహీద్ దర్గా అర్జీలు రూ 85 లక్షలు, ఎపిఎస్‌పిడిసిఎల్ రూ 3.79 కోట్లు, జిజిహెచ్‌లో రూ 23 కోట్లు, నేషనల్ హైవే పై గోలగమూరి రోడ్లు, అయ్యప్పగుడి ప్రాంతాల్లో హైవే కోసం రూ 74 కోట్లు, పబ్లిక్ హెల్ రూ 2.80 కోట్లతో చేపడు తున్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పడిన తర్వాత నిధులు కొరత ఉందని చెబుతున్నా తన నియోజకవర్గంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నిధుల తీసుకొచ్చి ఖర్చు చేయడం పట్ల ప్రజలు ఆభినందనలు వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేష్ తన ట్విట్టర్‌లో కోటంరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు కేవలం 60 రోజుల్లో 339 పనులు పూర్తి చేయడం అరుదైన సంఘటనగా పేర్కొన్నారు.

15న ప్రారంభిస్తున్నాం : కోటంరెడ్డి

ప్రజలకు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా కేవలం 60 రోజుల్లో 339 పనులు పూర్తి చేశానని, ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం తన కార్యాల యంలో మీడియాతో మాట్లాడారు. ఈనెల 15న ఉదయం 9 గంటలకు ప్రజలు , కూటమి నాయకులు ప్రారంభిస్తా న్నారు. మంత్రి పి. నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్‌సి బీద రవిచంద్ర చేతుల మీదుగా చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, నారా లోకేష్‌కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. తన నియోజకవర్గంలో రూ 231 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నా మన్నారు. కూటమి ప్రభుత్వం కేవలం పది నెలల కాలంలో ఇంతటి అబివృద్ధి చేశామన్నారు.

తాను చేసిన అభివృద్ధిని పుస్తక రూపంలో విడుదల చేస్తున్న ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

మైనింగ్‌లో టిడిపి మాఫియా..!

- ◆ఐదు రోజుల్లో మైన్స్ తెరుచుకోవాలి
- ◆ప్రత్యేక్ష పోరాటానికి సిద్ధం
- ◆మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అల్టీమేటం

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

సైదాపురం మైనింగ్ విషయంలో టిడిపి నేతల మాఫీయా హల్‌చల్ చేస్తుందని, కోట్ల రూపాయాలు దోచుకుంటున్నారని మాజీ మంత్రి పి. అనిల్‌కుమార్ యాదవ్ ఆరోపించారు. ఆదివారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు తన కటుంబ సమస్య వల్ల పదినెలలు దూరంగా ఉన్నానని, ఇక నుంచి రాజీయాల్లో సీరియస్‌గా ఉంటానన్నారు. సైదాపురంలో మైనింగ్ మాపీయాలో ఎంపి వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి కీలకంగా వ్యవహ రిస్తున్నారన్నారు. ఆయనకు చెందిన రెండు ఎక్స్‌పోర్టు కంపెనీలు మాత్రమే విదేశాలకు తెల్లరాయి సరఫరా చేస్తున్నాయన్నారు. లక్ష్మీ క్వార్ట్జ్ ప్రైవేట్ లిమిటెట్‌లో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి డైరెక్టర్‌గా ఉంటున్నారన్నారు. మరో కంపెనీ కూడా ఉందని ఆరోపించారు. తనకు మాత్రమే సరుకు విక్రయించాలని మైన్స్ యజమానులను బెదిరించారని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో అక్రమ మైనింగ్ జరిగిందని ప్రచారం చేశారని, అందువల్లే తమ ప్రభుత్వం రూ 255 కోట్లు ఫైన్ వేసిందన్నారు. ఒక్క రూపాయి వారి నుంచి వసూలు చేయలేదన్నారు. ఫైన్ కట్టని కంపెనీలను మళ్లీ ప్రారంభించారన్నారు. సైదాపురంలో సుమారు 200 మైన్స్ ఉన్నాయన్నారు. ప్రస్తుతం కేవలం 30 మైన్స్ మాత్రమే పనిచేస్తున్నాయన్నారు. గతంలో ప్రభుత్వానికి మైన్స్ ద్వారా అదాయం వచ్చేదని, ఇప్పుడు అది రావడం లేదన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైన్ యజమానులు కోర్టుకు వెళ్లారని, ఇప్పటికీ వారికి న్యాయం జరగలేదన్నారు. కొందరు పెద్ద మనుషుల ముసుగులో మైనింగ్‌ను దోచుకుంటున్నారని, వెంకటగిరి రాజాలు తమ మైన్స్‌ను ప్రారంభిం చలేకపోతున్నారన్నారు. తాను కేసులకు భయపడడనని.. కేసులను ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. సైదాపురంలో ప్రస్తుతం నిల్వ ఉన్న తెల్లరాయిని వేలం వేస్తే రూ 1500 కోట్లు ఆదాయం వస్తుందన్నారు. దీనికి కొందరు దోపిడి చేయడానికి రికార్డులు మాయం చేస్తున్నారని ఆరోపించారు.ఆ మొత్తం రాజధాని నిర్మాణానికి ఉపయోగిం చుకోవచ్చునని సలహా ఇచ్చారు. సైదాపురం మైన్స్‌లో గుండాలు, రౌడీలు రాజ్యమేలుతున్నారని, ఎవరినీ అక్కడకు రానివ్వడం లేదన్నారు. ఈ విషయమై ఎస్‌పికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. తనకు మైన్స్‌కు సంబంధం లేదని చెప్పిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇప్పుడు ఎందుకు వ్యాపారం చేస్తున్నారన్నారు. ఐదు రోజులు ప్రభుత్వానికి సమయం ఇస్తున్నానని.. మైన్స్ తెరుచుకోవాలని, లేదంటే తాను సైదా పురం వెళ్తానని తెలిపారు. ఇక మీదట ప్రత్యక్ష పోరాటానికి సిద్ధంగా ఉన్నానన్నారు.

ఉన్నత విద్యనందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని నిరుపేదలకు ఉన్నత స్థాయి విద్య అందించటమే ధ్యేయంగా వి ఆర్ సి కాలేజీని మన ప్రారంభిస్తున్నట్లుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు.ఆదివారం సాయంత్రం మంత్రి నారాయణ వి ఆర్ సి కాలేజీ పునర్నిర్మాణ పనులను కమిషనర్ నందన్ తో కలిసి పరిశీలించారు. అన్ని తరగతి గదులను పరిశీలించి తగు సూచనలు చేశారు. మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల ఆటపాటలకు అనుకూలంగా గ్రౌండ్ లో ఉన్నటువంటి పాత శిధిలమైన భవనాలను తొలగించి మైదానాన్ని నిర్మించాలని ఆదేశించామన్నారు. నగర నడిబొడ్డులో మూడు షిఫ్టుల్లో 8 వేలకు పైగా విద్యార్థులు చదువుకున్న ప్రతిష్టాత్మక కాలేజీని గత ప్రభుత్వ నిర్వాహకులు నిర్వీర్యం చేశారన్నారు. గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా కాలేజీని అన్ని విధాలుగా అభివద్ధి చేసి నగరంలోని పేదలు, నిరుపేదలకు ఉన్నత స్థాయి విద్యను అందిస్తామన్నారు. పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నా యన్నారు.వచ్చే విద్యా సంవత్సరం పేదల అడ్మిషన్లు రెండు వేలకు పెంచుతామన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

పుస్తక పఠనం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శాఖ గ్రంథాలయం ఆదివారం 'చదవడం మా కిష్టం' కార్యక్రమం నిర్వహించారు. పుస్తక ప్రదర్శన చేశారు. కథలుపై ప్రశ్నలు వేశారు. విద్యార్థులు స్నేహితులను కూడా తీసుకు రమ్మని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థుల తోపాటు ప్యాకల్టీ. జి.అంకమ్మరావు, గ్రంథ పాలకురాలు పి నాగరజని ఉన్నారు.

తెగిన హెచ్‌టి విద్యుత్ లైన్

సిబ్బంది అప్రమత్తం -తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : నడి రోడ్డుపై విద్యుత్ హైటెన్షన్ వైరు తెగిపడింది. విద్యుత్ సిబ్బంది అప్రమత్తంతో పెద్ద ప్రమాదమే త ప్పింది. తోటపల్లి గూడూరులో ముందస్తు ఎటువంటి సూ చనలు లేకుండా ఆదివారం సాయంత్రం ఉన్నట్టుండి బ లమైన ఈదురు గాలులు వీచాయి. ఈ గాలులకు విద్యుత్ హైటెన్షన్ వైరు తెగి నడి రోడ్డుపై పడింది. హై టెన్ష న్ విద్యుత్ లైన్ తెగిపడ్డ సమాచారం అందుకొన్న లైన్ మెన్ ఫణింద్ర, జూనియర్ లైన్ మెన్లు బాబు, నవీన్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే కరెంట్ నిలిపి వేశారు. దీంతో ఆ మార్గంలో వెళ్తున్న వాహనదారులకు ప్రమాదం తప్పింది. సమస్య పై తక్షణమే స్పందించిన లైన్ మెన్ ఫణింద్ర, జె. ఎల్.ఎంలు బాబు, నవీన్ లను గ్రామస్తులు అభినందించారు.

తెల్లరాయి తరలించేందుకు యత్నం

లారీని స్వాధీనం చేసుకున్న పోలీసులు

ప్రజాశక్తి -సైదాపురం

సైదాపురం ఎంఎస్,కాలనీ సమీపంలోని యార్డులో అక్రమంగా క్రేన్ సహాయంతో ఐదుగురు వ్యక్తులు లారీ లోకి ఎక్కించి క్వార్జ్ రాయిని తరలించేందుకు యత్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకుని ఆ లారీని స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎ స్‌ఐ కాంతికుమార్.తెలిపారు.

గ్రామ కమిటీల ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని స్వర్ణజపురం గ్రామంలో టిడిపి గ్రామ కమిటీలు వేయాలని కందుకూరు నియోజకవర్గ ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఆదివారం గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకొనేందుకు స్వర్ణజపురంలో కాకు నాగేశ్వరావు ఇంటి వద్ద సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ ఉమ్మినేని సుబ్బారావు, మేకల మాల్యాద్రి, చెన్నారెడ్డి మహేష్, పొట్టేళ్ల మురళి, బుల్లయ్య, చుండూరు ప్రసాద్, మద్దసాని కష్ణ, గ్రామ నాయకులు కాకు నాగేశ్వరరావు ఎన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రంగయ్య అనే వ్యక్తి మృతిచెందాడు. కందుకూరు మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన రంగయ్య(65) సైకిల్ పై వస్తుండగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో లారీ ఢీకొంది. రంగయ్య కాలిపై లారీ చక్రాలు ఎక్కడంతో కాలు నుజ్జునుజ్జు అయింది. ప్రమాదాన్ని గమనించిన ప్రజలు వెంటనే 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. ప్రజల సహకారంతో 108 వాహనంలో గాయపడిన రంగయ్యని కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించగా పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తీసుకెళ్లమని డాక్టర్లు సూచించారు. గాయపడిన రంగయ్యని ఒంగోలు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించినట్లు తెలిసింది. కందుకూరు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం..

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలం మోచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని తెట్టు గ్రామ సచివాలయం కార్యాలయంలో సిబ్బంది నిర్లక్ష్యం కనిపిస్తోంది. కంప్యూట్ ఆఫ్ చేయకపోవడంతో. శని, ఆదివారం రెండు రోజులపాటు పగలు ఆన్‌లోనే ఉంది. శనివారం సచివాలయం సిబ్బంది విధులకు హాజరై ముగించుకొని వెళ్లే సమయంలో కంప్యూటర్ స్విచ్ ఆఫ్ చేయలేదు. సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. అలా కంప్యూట్ ఆన్‌లోనే ఉండటం వల్ల అసలే తొలకర్లు పడే కాలం..ఉరుములు కారణంగా కంప్యూట్ పనిచేయకుండా పోయే ప్రమాదముంది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా బాధ్యతా హితంగా ఉండేలా చూడాలని కోరుతున్నారు.



ఆన్‌లో ఉన్న కంప్యూటర్

ఓరుపల్లి చెరువులో అక్రమ మైనింగ్

పంట పొలాల పరిస్థితి ప్రశ్నార్థకం - స్థానికులకు మైనింగ్ మాఫియా హెచ్చరికలు

చెరువులో అక్రమ మైనింగ్ చేపట్టిన దృశ్యం

ప్రజాశక్తి -సైదాపురం

సైదాపురం మండలం ఓరుపల్లి చెరువులో అక్రమ మైనింగ్ యథేచ్ఛగా కొనసాగుతోంది. అక్రమార్కులుకు రక్షణ కవచంలా అధికారులు నిలుస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ మైనింగ్ చేసేందుకు చెరువులో ఏకంగా చెరువు కలుజు దగ్గరే భారీ యంత్రాలతో భారీ గోతులు తవ్వీ మరీ మైనింగ్ మాఫియా సాగిస్తున్నారు. మాఫియా కారణంగా ఎండా కాలంలో నీటి కోసం పశు పక్షాదులుకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇలా చెరువులో అక్రమ మైనింగ్ చేస్తే వందల ఎకరాల పంట పొలాల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారనుంది. సాధారణ జనం మైనింగ్ వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదు. మైనింగ్ మాఫియా హెచ్చరికలతో స్థానికులు అటు వైపు వెళ్లడానికే భయపడుతున్నారు. కార్మికులు జీవనాధారం కోసం ఎక్కడైనా రాళ్లు పగలగొట్టి కంకర చేస్తుంటే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్న అధికారులు ఈ బడా మైనింగ్ మాఫియాపై ఎందుకు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు పెదవి విరుస్తున్నారు.ఓరుపల్లి చెరువులో అక్రమ మైనింగ్ గురించి ఇరిగేషన్ అధికారులను వివరణ కోరగా అసలు ఆ విషయం తమకు తెలియదని చెప్పడం కొసమెరుపు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ అక్రమ మైనింగ్‌కు చెక్‌పెట్టి చెరువులను కాపాడాలని, తద్వారా పంట పొలాలు ఎడారిగా మారకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మైనింగ్ అక్రమార్కులు వెలికి తీసిన తెల్లరాయి(క్వార్ట్జ్)

పారిశుధ్య పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు

పట్టణ పురపాలక శాఖ మంత్రివర్యులు పి. నారాయణ ఆలోచనల మేరకు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని పార్కులలో జిమ్ పరికరాలు, పచ్చదనం, పెయింటింగ్ తదితర మౌలిక వసతులను కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ నందన్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో ని 23వ డివిజన్ స్థానిక జీ.వీ.ఆర్.ఆర్ కళాశాల సమీపంలోని కళ్యాణ్ నగర్ పార్కును పరిశీలించి పార్కులో నూతనంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పార్కును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. జూన్ 15 నాటికి నెల్లూరు నగరంలో అన్ని పార్కులను సుందరంగా తీర్చిదిద్ద నున్నామని తెలిపారు. అనంతరం స్థానిక రంగనాయకులపేట తిక్కన పార్కు, ఎఫ్.సి.ఐ కాలనీలోని 2 పార్కులు, వేపదరువు ప్రాంతంలోని పార్కును కమిషనర్ సందర్శించారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని పార్కులను అభివద్ధి చేసి పార్కులలో అవసరమైన ఆట వస్తువులు, క్రీడా పరికరాలు, వ్యాయామ సౌకర్యాలను, పాదచారుల ట్రాక్, పచ్చదనం, పెయింటింగ్, బెంచీలు తదితర మౌళిక సదుపాయాలను కల్పించి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోనున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ. లు రహంతు జానీ, డి.ఈ.రఘురాం, అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుండమకట్ట ఊట చెరువులో దుర్గంధం..

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణ నడిబొడ్డున ఉన్న గుండమకట్ట ఊట చెరువు గత కొద్ది రోజులుగా కంపు కొడుతుంది. గుండమ్మ కట్ట లో ఉన్న నీటి నుండి దుర్వాసన రావడంతో ఆ చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుండమ్మ కట్ట నుంచి దుర్వాసన రావడానికి కారణం ఏమిటో స్పష్టంగా తెలియకపోయినాప్పటికీ ప్రజల రకాలుగా అనుమనిస్తున్నారు. గుండమ్మ కట్ట ఊట చెరువులో పెంచుతున్న చేపలకు ఆహారంగా వేస్తున్న వ్యర్థాల వల్ల దుర్వాసన వస్తుందని కొందరు భావిస్తున్నారు. చెపలు కూడా చనిపొవడం వల్ల వాసన వస్తుందని తెలిస్తుంది. అలాగే గుండమ్మ కట్ట చుట్టుపక్కల నివాసముంటున్న ప్రజలు వారి ఇళ్లలోని మురుగునీటితోపాటు లెట్రిల్లా వ్యర్థాలను కూడా గుండమ్మ కట్ట నీటిలోకి వదలడం వల్ల ప్రజల భరించలేని విధంగా దుర్వాసన వస్తుందని కొందరు అంటున్నారు. గుండమ్మ కట్ట ఊట చెరువు పట్టణం నడిబొడ్డున ఉండడంతో దాన్ని చుట్టుపక్కల వ్యాపార సముదాయాలతో పాటు నివాస గహాలు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఈ వాసన దాటికి తట్టుకోలేక ఇప్పటికే కొందరు మున్సిపల్ అధికారుల దష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. అయితే ఈ దుర్వాసన రాకుండా చేయడానికి మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శలు వినిపిస్తున్నయి. గుండమ్మ కట్ట చెరువును అనేకమంది ఆక్రమించి వ్యాపార సముదాయాలతో పాటు గహాలను కూడా నిర్మించుకున్నారు .గుండమ్మ కట్ట ప్రాంతంలోని స్థలాలు కోట్ల రూపాయల విలువ చేస్తున్నాయి. ఆక్రమణలు తొలగించకపోగా గుండమ్మ కట్ట ఊట చెరువును కలుషితం కాకూడా నివారించలేకపోతున్నారు. అంతేకాక మున్సిఫల్ అధికారులు పేక్షక పాత్ర పోషిస్తే కందుకూరు పట్టణం కాలుష్యం కోరల్లో చిక్కుకొని ప్రజలు అనారోగ్యాల పాలయ్యే ప్రమాదముంది.

దుర్వాసన వెదజల్లుతోన్న చెరువు ఇదే..

రక్తదానం మిన్న

హెడ్ కానిస్టేబుల్‌కు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు

ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్‌లో ఒక పేషెంట్ కి మేజర్ హార్ట్ సర్జరీ నిమిత్తం అరుదైన గ్రూపు రక్తము అవసరము అని తెలుసుకుని వెంటనే స్పందించిన బ్లడ్ డొనార్స్ వాట్సాప్ గ్రూపు సభ్యులు కందుకూరు సర్కిల్ ఆఫీస్ లో పనిచేసే హెడ్ కానిస్టేబుల్ నర్రా శంకర్రావు, పట్టణం సంతోష్ నగర్ గౌస్ మొహియుద్దీన్ తోటకి చెందిన షేక్ ఆజాద్‌లు కందుకూరు నుండి ఒంగోలు వెళ్లి రక్తదానం చేశారు. . నర్రా శంకర్రావు,షేక్ ఆజాద్ లు సామాజిక సేవా దక్పథం కలిగి ఉండి గతంలో కూడా చాలాసార్లు రక్తదానం చేసి చాలామంది ప్రాణాలను కాపాడారు. సరైన సమయంలో స్పందించి రక్తదానం చేసిన హెడ్ కానిస్టేబుల్ శంకర్రావు ,షేక్ ఆజాద్ లకు పేషెంట్ తరపు బంధువులు కతజ్ఞతలు తెలిపారు. కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్ శంకర్రావు షేక్ ఆజాద్ ల సేవా దక్పథం అభినందనీయులన్నారు.

రక్తదానం చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ శంకర్రావు

బాస్కెట్ బాల్ జట్లు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు

ఉమ్మడి ప్రకాశం జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల బాస్కెట్ బాల్ జంట్ల ఎంపిక ఆదివారం టి.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం జరిగింది. ఈ ఎంపికలో జిల్లా వ్యాప్తంగా సుమారు 30 మంది బాలురు 30 మంది బాలికలు పాల్గొన్నారు . వీరిలో నైపుణ్యం కనపరిచిన 12 మంది బాలురు 12 మంది బాలికలను ఎంపిక చేవారు. ఈ జట్లకు పామూరు సెయింట్ మార్ఫ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఈనెల 7వ తారీకు నుండి 14 తారీకు వరకు శిక్షణ శిబిరం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన జట్లు ఈనెల 15 వ తేదీ నుంచి 18వ తేదీ వరకు చిత్తూరులో జరిగే సబ్ జూనియర్స్ రాష్ట్ర ఛాంపియన్ షిప్‌లోపాల్గొంటారు. జిల్లా అసోసియేషన్ కార్యదర్శి టి సుబ్బారావు, అసోసియేషన్ కోశాధికారి ముప్పారపు జయకుమార్ ,అసోసియేషన్ నెంబర్ సయ్యద్ జిలాని బాషా ఉన్నారు.

బాలికల జట్టు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : వేసవి దృష్టా ప్రజల కోసం పట్టణ టిడిపి ఆధ్వర్యంలో స్థానిక పామూరు రోడ్డు ఎన్‌టిఆర్ జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఎంఎల్‌ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ వేసవికాలం దష్ట్యా ప్రజల కోసం పట్టణ టిడిపి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేయాలని ఎంఎల్‌ఎ సూచించారు. పట్టణ పార్టీ కమిటీ సభ్యులకు ఎంఎల్‌ఎ పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు ముచ్చు శ్రీను , చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర ,అత్తంటి శ్రీహరి నాయుడు, ముచ్చు వేణు, చుండూరి శ్రీను, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకట సుధాకర్, చీదెళ్ల వేణు, పున్నం వీరాస్వామి, మేడ మల్లికార్జున, ఉన్నం కొండలరావు, పీలా శ్రీను, ముప్పవరపు వేణు, అత్తింటి శివకష్ణ ఉన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఇంటూరి

విద్యుత్ వినియోగదారులకు సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు : అదనపులోడు వాడుకొన్న గహ వినియోగదారులకు విద్యుత్ శాఖ వారు 50 శాతం రాయితీతో అదనపులోడు క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని విద్యుత్ శాఖాధికారులు తెలిపారు. గతంలో ఒక కిలోవాటుకు రూ 2200 కట్టవలసి ఉన్నది కానీ ఇప్పుడు ఒక కిలోవాటుకి రూ 1200 మాత్రమే చెలిస్తే సరిపోతుందని తెలిపారు. ఈ అవకాశం 30-06-2025 వరకు విద్యుత్ శాఖ కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

నీటిని పొదుపుగా వాడాలి

- ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

కనిగిరి రిజర్వాయర్‌లోని నీరును వృథాగా పోనివ్వకుండా ప్రతి నీటిబొట్టును పొదుపుగా వాడాలని రైతులకు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలియజేశారు. మండల పరిధిలోని కనిగిరి రిజర్వాయర్ క్రస్ట్ గేట్లు ఎత్తి ఈస్టన్ ఛానల్, సదరన్ ఛానల్‌కు ఆదివారం రెండవ పంటకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనిగిరి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడమన్నది సందర్భంలో వరుణ దేవుడు కరుణించి వర్షం పడటం శుభ సూచకమన్నారు. గత సంవత్సరం నియోజకవర్గ పరిధిలోని రైతులు పంటలు పండించి అధిక దిగుబడులు రాబట్టినందుకు సంతోషంగా ఉందన్నారు. తాను ఎంఎల్‌ఏగా ఎన్నికైన 11 నెలలలోనే కనిగిరి రిజర్వాయర్ నుంచి రెండుసార్లు పంటల కోసం విడుదల చేయడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. రిజర్వాయర్లో తగినంత నీరు ఉండడం వల్ల రెండవ పంటకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఇరిగేషన్ అధికారులు, సాగునీటి సంఘ అధ్యక్షుల సహకారంతో చివరి ఆయకట్టు వరకు నీరును అందిస్తామన్నారు. నీటిని వృథా కానీ ఇవ్వకుండా పొదుపుగా వాడాలని రైతులకు ఆమె సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రైతులందరూ సుభిక్షంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు, నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బత్తుల హరికృష్ణ,సూరా శ్రీనివాసులురెడ్డి, ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, పుట్ట సుబ్రహ్మణ్యం నాయుడు, తాళ్లస్వామి, కొన్నిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

టిఒడి టారిఫ్‌తో బిల్లింగ్

- ఎస్ఇ విజయన్

ఇంటర్వ్యూ



ప్రజాశక్తి-నెల్లూరు

సోలార్ పవర్స్‌లో విద్యుత్తు వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్రిడ్‌పై భారాన్ని తగ్గించాలని కేంద్రం ఆలోచన చేస్తూ ఆదిశగా అడుగులు వేస్తుంది. ఈ క్రమంలో ఈ ఏడాది నుంచి విద్యుత్తు ఛార్జీల వసూళ్లకు నూతన నిబంధనలు అమలు చేస్తుంది. టైమ్ ఆఫ్ డే (టిఒడి) టారిఫ్ సిస్టమ్ పేరుతో విద్యుత్తు ఛార్జీల వసూళ్లకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఈ విధానం అమలు చేస్తే పగలు విద్యుత్ వినియోగానికి ఒక విధమైన ఛార్జీలు, రాత్రి సమయంలో విద్యుత్తు వినియోగానికి మరో రకమైన ఛార్జీలు వసూళ్లు చేసేందుకు కేంద్ర విద్యుత్తు శాఖ సిద్ధం అయింది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వారి ఆదేశాల ప్రకారం టిఒడి (టైం ఆఫ్ డే) టారిఫ్ ప్రకారం బిల్లింగ్ చేస్తామో ఎస్ఈ విజయన్ మాటల్లో..

ప్రశ్న. టైమ్ ఆఫ్ డే టారిఫ్ ప్రకారం విద్యుత్తు ఛార్జీల వసూళ్లు చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుంది. అయితే ఈ విధానం ఏయే సర్వీసులకు వర్తిస్తుంది. కిలోవాట్లకు ఉదయం ఎంత వసూలు చేస్తారు.. రాత్రి సమయంలో విద్యుత్తు వినియోగానికి ఏ విధంగా ఛార్జీలు వసూలు చేస్తారు..?

జవాబు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వారి ఆదేశాల ప్రకారం టిఒడి (టైం ఆఫ్ డే) టారిఫ్ ప్రకారం బిల్లింగ్ చేస్తాం. ఈ టిఒడి కేటగిరి-2, కేటగిరి-3 సర్వీసులకు మాత్రమే వర్తిస్తుంది. కేటగిరి-2లో 10 కిలో వాట్ ల నుండి 20 కిలో వాట్ వరకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వచ్చిన టిఒడి యూనిట్స్‌కు 50 పైసలు రాయితీ ఇస్తున్నామని, సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వచ్చిన టిఒడి యూనిట్స్‌కు అదనంగా 50 పైసలు వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేటగిరి-2లో 20 కిలో వాట్‌ల కంటే ఎక్కువ లోడ్ ఉన్న సర్వీసులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వచ్చిన టిఒడి యూనిట్స్ కు 1 రూపాయి రాయితీ లభిస్తుంది. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వచ్చిన టిఒడి యూనిట్స్‌కు అదనంగా 1 రూపాయి వసూలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కేటగిరి-3లో 15 కిలోవాట్/20 హెచ్.పి. నుండి 25 కిలోవాట్/33.5 హెచ్.పి. వరకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వచ్చిన టిఒడి యూనిట్స్‌కు 50 పైసలు రాయితీ ఇస్తున్నామని, సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వచ్చిన టిఒడి యూనిట్స్ కు అదనంగా 50 పైసలు వసూలు చేస్తాం. కేటగిరి 3 లో 25 కిలో వాట్/33.5 హెచ్.పి. ల కంటే ఎక్కువ లోడ్ ఉన్న సర్వీసులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వచ్చిన టిఒడి యూనిట్స్ కు 1 రూపాయి రాయితీ ఇస్తున్నామని, సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వచ్చిన టిఒడి యూనిట్స్ కు అదనంగా 1 రూపాయి వసూలు చేస్తాం.

ప్రశ్న. విద్యుత్తు బిల్లులు చెల్లింపుల్లో వినియోగదారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు, చెల్లింపులు సులభతరం చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు..?

జవాబు. విద్యుత్ బిల్లు చెల్లింపుల్లో వినియోగదారులు ఇబ్బందులు పడకుండా ఏపిఎస్‌పిడిసిఎల్ చర్యలు తీసుకుంది. మేలో నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. విద్యుత్ బిల్లులోనే చెల్లించాల్సిన మొత్తానికి క్యూఆర్ కోడ్‌ను ఇక చేస్తున్నాం. దాంతో వినియోగదారులు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం యాప్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి విద్యుత్ బిల్లును డిజిటల్ పేమెంట్ ద్వారా చెల్లించవచ్చు. రీడర్స్ కూడా క్యూఆర్ కోడ్ వచ్చేంతవరకు బిల్లును కట్ చేయవద్దని క్యూఆర్ కోడ్ వచ్చిన తర్వాతే బిల్ కట్ చేసి వినియోగదారులకు ఇవ్వాల్సిందిగా సూచనలు చేశాం. మే లో వినియోగదారులకు ఇచ్చిన కరెంటు బిల్లులో సెక్యూరిటీ డిపాజిట్ ఉన్న సెక్యూరిటీ డిపాజిట్‌పై వడ్డీ ఎంత ఇస్తున్నది సమాచారం ఇస్తున్నాం. ఏదైనా ఒకసారి మీ సెక్యూరిటీ డిపాజిట్‌పై 8.5 శాతం వడ్డీ చెల్లిస్తున్నాం. ఈ వడ్డీ ఎంత వచ్చిందో మీరు మీ కరెంటు బిల్లులో ఐఎస్‌డి కాలంలో ఉంటుంది.

ప్రశ్న. వేసవి కాలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యను అధిగమించేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రజలు తమ తమ స్థాయిని బట్టి ఫ్యాన్లు, కూలర్లు, ఎసిలు, ఎక్కువ సమయం వినియోగించి ఉపశమనం పొందుతుంటారు. ఈ క్రమంలో విద్యుత్తు వినియోగం ఎక్కువ కావడంతో ట్రాన్స్‌ఫారాలపై అదనపు భారం పడుతుంది. ఈ భారం వల్ల ట్రాన్స్‌ఫారం పేలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్స్ సమీపంలో ఉన్న ఫీజ్ క్యారీయర్స్ కాలిపోవడం వంటివి సంభవిస్తాయి. మరికొన్ని ప్రాంతాల్లో విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు పడి ఉండటం వల్ల విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు సిబ్బంది ప్రతివారం ఆయా సబ్‌స్టేషన్ పరిధిలో జంగిల్ క్లియరెన్స్ చేయడం, ట్రాన్స్‌ఫారం వద్ద ఉన్న ఫీజు క్యారియర్లను పరిశీలించడం, ఏదైనా సందర్భాలల్లో ట్రాన్స్‌ఫారంపై అధనపు భారం పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే ఎక్కువ సామర్థ్యం ఉన్న ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేయడం వంటివి చేస్తున్నాం.

పెట్రోల్ బంక్ ప్రారంభం చేస్తున్న మంత్రి ఆనం

పెట్రోల్ బంక్ ప్రారంభం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని హసనాపురం, గ్రామంలో ప్రధాన రహదారి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్.పి.సి.ఎల్ పెట్రోల్ బంకును ఆదివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. ముందుగా ప్రారంభానికి విచ్చేసిన మంత్రి ఆనంకు పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అలాగే మంత్రి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆనం మాట్లాడుతూ నాణ్యమైన పెట్రోలు డీజలును వినియోగదారులకు అందించాలని, పెట్రోలు పట్టించుకున్న తర్వాత వారికి వెనుకనే బిల్లును ఇవ్వాలని, వినియోగదారులపై అంకితభావంతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా కడు జాగ్రత్త వహించాలని, పెట్రోల్ బంకు నిర్వాహకులు నూకరాజు వెంగళరెడ్డికి చిన్నపరెడ్డి గోపాల్ రెడ్డికి ఆనం సూచించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు, మండల టిడిపి నాయకులు కాటంరెడ్డి నరసింహరెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, వివేకానంద రెడ్డి, మాజీ తెలుగు యువత అధ్యక్షులు ఏలూరు మాలాద్రి నాయుడు, అబ్బిపురం సర్పంచ్ మాధవరెడ్డి, సుధాకర్ రెడ్డి, అల్లంపాటి కృష్ణారెడ్డి, వాకిచర్ల బాబు,ఖాదర్ బాషా, అలాగే వైసిపి నాయకులు ఎంపిపి బోయళ్ళ పద్మజా రెడ్డి, జనార్ధన్ రెడ్డి,కోటి రెడ్డి,పెట్రోల్ బంక్ నిర్వాహకులు నూకరాజు పెద్ద వెంగల్ రెడ్డి, చిన్న వెంగల్ రెడ్డి, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - ఉదయగిరి

అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీరాముల ఉత్సవంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎఎంసి చైర్మన్ మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఇందిరానగర్ కాలనీలో ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవముకు వచ్చిన మన్నేటిని ఆలయ కమిటీ స్థానికులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలో ఆయన పాల్గొని శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని ఈ ఆలయ అభివృద్ధికి స్థానికులుగా అన్ని కులాలకు సంబంధించి వారు ఉన్నారని ఇలా ఈ ఉచ్చవము జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి మీరు అంత ఒక కమిటీ ఏర్పాటు చేసుకుంటే తిరుమల తిరుపతి దేవస్థానం నుండి తగిన నిధులు వచ్చేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. దాంతో ఆలయం మరింతగా అభివృద్ధి చెందుతుందని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దష్టికి తీసుకు వెళ్లి నిధులు తెప్పించడం తమభద్యతన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్థానికులు వెంకటరెడ్డిని శాలబాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రంతుజాని, మున్నా, గాజుల బాబు, గాజుల అర్షద్, సురేష్, అంకయ్య, జ్యోతి, అశోక్, కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవ కమిటీకి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం



రానున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నూతన కమిటీని ఏర్పాటు చేయగా కమిటీ సభ్యులు ఆదివారం స్థానిక మండలం జొన్నవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఆర్య భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి వారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేయించారు. మే 17వ తేదీ నుండి 27 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు నూతన కమిటీని నియమించినందుకుగాను తిరుపూరు అశోక్ రెడ్డి, కనపర్తి నాగేంద్ర, నక్కల శివకృష్ణ, తిరువాయి పాటి నందకుమార్, ముంగర శివకుమార్, శ్రీశైలం శశి శేఖర శర్మతోపాటు సభ్యులందరూ ఎమ్మెల్యే వేమి రెడ్డి ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

షేక్ ఆరీఫ్‌కు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-కోవూరు

కోడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామవాసి షేక్ ఆరీఫ్ కు లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ పంజాబ్ నుంచి పిహెచ్‌డి డిగ్రీ మంజూరైంది. 2025 ఏప్రిల్ 25న ఆయనకు పిహెచ్‌డి డిగ్రీ లభించింది. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో పవర్ క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ఆఫ్ డిస్ట్రిబ్యూటెడ్ సిస్టమ్స్ బై యూజింగ్ సోలార్ అండ్ విన్ బేస్డ్ డిస్ట్రిబ్యూటెడ్ జనరేటర్స్ అనే అంశంపై పరిశోధన చేసి పవర్ క్వాలిటీని ఇంప్రూవ్మెంట్ చేసి పవర్ లాస్ ని తగ్గించి హార్మోనిక్స్‌ని తగ్గించడం అనే విషయంలో పరిశోధన చేయడం ద్వారా పిహెచ్‌డి పట్టా లభించిందన్నారు. పరిశోధన మార్గదర్శినిగా డాక్టర్ సురేష్ కుమార్ సోడా బత్తుల, ఉప మార్గదర్శడిగా డాక్టర్ సచిన్ మిశ్రా పనిచేశారు. వైవా పరీక్షను ఐఐటి ధన్బాద్ విశ్వవిద్యాలయం వారు పరిరక్షణలో నిర్వహించారు. పరిశోధన ఫలితంలో భాగంగా 4 ఇంటర్నేషనల్ జనరల్, రెండు కాన్ఫరెన్స్ పేపర్లో ప్రచురితమయ్యాయన్నారు. ఈ విధంగా పేద కుటుంబంలో పుట్టి గౌరవపదమైన డాక్టరేట్ పట్టాను పొందడంతో విద్యావంతులు మండల ప్రజలు అతన్ని అభినందించారు.

'ఎంకెఎస్' వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం అక్కరాజు వారి కండ్రిక ఎంకెఎస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 7వ వార్షికోత్సవం కార్యక్రమం శనివారం పాఠశాల ప్రాంగణంలో పాఠశాల కరస్పాండెంట్ సాధనాల మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ పాఠశాల ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు గత ఏడు సంవత్సరాల నుండి మండలంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యం మెమొంటోలను నగదు బహుమతులతో సత్కరించారని, పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు ప్రముఖ ఇంజనీరింగ్‌లలో జేఈఈ మెయిన్స్ పోటీ పరీక్షలలో ఎంకెఎస్ పాఠశాల విద్యార్థులు విజయ్ కేతనం ఎగరవేశారని తెలిపారు. మండలంలో ఎంకెఎస్ స్కూల్ విద్యార్థులకు విద్యాబుద్ధులను నేర్పి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు పాఠశాల అధ్యాపకులు నిరంతరం కృషి చేస్తున్నారనని తెలిపారు. కార్యక్రమంలో ఆధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

అంకాలమ్మ విగ్రహ ప్రతిష్ట

- పాల్గొన్న మంత్రి ఆనం, ఎంపి విపిఆర్, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని పెద్దిరెడ్డిపల్లిలో శ్రీ అంకాలమ్మ తల్లి ఆలయ జీర్ణోద్ధరణ సహిత నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం చేపట్టారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ కాకర్ల సురేష్, కనిగిరి ఎంఎల్ఎ ఉగ్ర నరసింహా రెడ్డి, ఎంఎల్‌సిలు బీద రవిచంద్ర, కంచర్ల శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు వారికి హారతి ఇచ్చి ఆహ్వానించగా, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గ్రామస్తులు కలసికట్టుగా అమ్మవారి ఆలయం జీర్ణోద్ధరణ చేయడం అభినందించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా తమవంతు సహాయ సహకారం అందిస్తామని హామీనిచ్చారు. అలాగే గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన వాటర్ ప్లాంటును ప్రారంభించారు. ముందుగా ధర్మవరంలో టిడిపి నేతలు వారికి ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ఛత్రపతి శివాజీ, ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి, మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ చిరంజీవి రెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మధు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, జడ్పిటిసి నాగేంద్ర, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, యూనిట్ ఇన్చార్జి నాదెళ్ల రాజా, వైస్ ఎంపిపి మధు, టిడిపి నాయకులు పోక మహేష్, పోద గుర్రం గోపి, పాలకొల్లు భాస్కర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, పేరం సుధాకర్ రెడ్డి, ఏనుగు వెంకటేశ్వర్లు రెడ్డి, మాలకొండ రెడ్డి, వెంకట్ రెడ్డి, నారాయణరాజు, వెంకటరత్నం, కొండలరావు యాదవ్, చక్కా మాధవరావు, తెల్లగొర్ల వెంకటయ్య, తాతపూడి లాభాన్, కొనిగిపోగు వెంగయ్య, పీరయ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల కేంద్రంలో ఓ మద్యం షాపు వద్ద రాత్రి జరిగిన సంఘటనతో మద్యం షాపు వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు అవసరం ఎంతైనా ఉందని తెలుస్తోంది. బస్టాండ్ ప్రాంతంలో ఉండే ఓ మద్యం షాపు వద్ద మద్యం కొనుగోలు విషయంలో గొడవ చోటుచేసుకుని షాపులో పనిచేసే ఓ ఉద్యోగిపై దాడికి తెగబడి నానా హంగామా చోటు చేస్తుంది. ఈ క్రమంలో పోలీసులు రావడం పరిస్థితి చక్కదిద్దారు. ఇటువంటి సంఘటనలో మద్యం తాగి ఉండే మందుబాబులు ఎలా ప్రవర్తిస్తారో చెప్పలేము. కాబట్టి షాపులో పనిచేసే ఉద్యోగుల భద్రత దృష్ట్యా సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సిసి కెమెరాలు ఉండడం వల్ల ఆకతాయిలు, ఇటువంటి గొడవలకు పాల్పడేవారి పట్ల కొంతమేర కట్టుడి ఏర్పడి గొడవలు జరగకుండా ఉంటాయి.

నేలరాలిన మామిడి వద్ద దిగాలుగా కూర్చున్న రైతు

ఈదురు గాలులు నేరరాలిన మామిడి

ప్రజాశక్తి-ఉలవపాడు

అకాల వర్షం ఈదురు గాలులకు మామిడి తోటల్లో కాయలు నెలరాలాయి. ఆదివారం మండల పరిధిలోఒక్కసారిగా వాతావరణం మార్పులు ఉరుములు, మెరుపులతో ఈదురు గాలులతో పాటు గాలివాన ప్రభావంతో మామిడి తోటలో కాయలు నేలరాలాయి. అసలే అరా కొర తోటల్లో 20శాతం పైగా కాపులు లేకపోవడం కౌలు రైతులు దిగాలు పడుతున్న సమయంలో పుండు మీద కారంలా గత నెలలో కొద్దిపాటి ఈదురుగాలులకు కొమ్మలు ఇరగడం కాయల రావటం జరిగింది. మరల ఆదివారం హఠాత్తుగా వాన, ఈదురు గాలులకు తోటల్లో మామిడికాయలు నెలరాలడంతో కౌలు రైతులు వాపోతున్నారు. ఉన్న కాస్త కాయలు పంటకు రాక మార్కెట్లో అమ్ముకోలేని పరిస్థితిలో ఈ కాయలు ఏం చేసుకోవాలని రైతులు కాయ వంక చూస్తూ కన్నీరు కారుస్తూ చూస్తూ ఉన్నాడు.

ఎన్‌సిసి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు

10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సిసి, నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్, క్యాంపు కమాండెంట్ గణేష్ గొదంగవే సారథ్యంలో ఎన్‌సిసి మూడవ వార్షిక శిక్షణా శిబిరం వెంకటాచలం మండలం సరస్వతి నగర్ అక్షర విద్యాలయలో గత ఏడు రోజులు నుంచి నిర్వహిస్తున్నట్లు ఎన్‌సిసి సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు తెలిపారు. ఈ క్యాంపులో శారీరక వ్యాయామం, యోగాసనాలు షిప్ మోడలింగ్, ఆయుధ శిక్షణ, పర్సనాలిటీ డెవలప్ మెంట్, ఎన్‌సిసి జనరల్, సోషల్ అవేర్నెస్,పేరెడ్ ట్రైనింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, సీమాన్ షిప్,నేవల్ ఓరియంటేషన్, సీమాఫోర్, యాంకర్ వర్క్, కమ్యూనికేషన్, తదితర విషయాలపై శిక్షణ నిచ్చారు. సోషల్ అవేర్నెస్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్, జాతీయ సమైక్యత, సామాజిక అవగాహన, సామాజిక అభివృద్ధి తదితర అంశాలపై శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా క్యాంపు కమాండెంట్ గణేష్ గొదం గవే మాట్లాడుతూ కేడేట్లు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రతి కేడేట్ దేశానికి ఉపయోగపడే విధంగా క్రమశిక్షణ, సేవా భావంతో మెలగాలని దేశ సమగ్రతకు, దేశ రక్షణకు బాల్యం నుంచే ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎన్‌సిసి క్యాడేట్లు అయినందుకు మీరు గర్వ పడాలని మీ సేవలతో దేశానికి గర్వకారణంగా నిలవాలన్నారు. ప్రతి రోజు సాయంత్రం ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కేడేట్లలోని అంతర్గత శక్తులను వెలికి తీసి వారి అభిరుచులను ఆసక్తులను గుర్తించి వారిలో దాగున్నా సృజనాత్మకతకు మెరుగులు దిద్దుతున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాంపు అడ్జుటెంట్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు,సబ్ లెఫ్టినెంట్ మల్లికార్జున రెడ్డి, థర్డ్ ఆఫీసర్లు మస్తానయ్య, కొండారెడ్డి, విద్యా సాగర్, అరోరా, సాయి శంకరి,దివ్య, పి ఐ స్టాఫ్ వైకుంఠం చీఫ్ ఇన్స్ట్రక్టర్, పెట్టీ ఆఫీసర్లు రంజన్, లోకేష్, లక్ష్మణ్, దీపక్,వెంకటేష్, రమణారావు, నవీన్, ఈశ్వర రావు, ఆఫీస్ సూపరింటెండెంట్ ముకుంద సాగర్, షిప్ మోడలింగ్ ఇన్స్ట్రక్టర్ రామన్, వివిధ కళాశాలలు, పాఠశాలల ఎన్ సి సి కేడేట్లు పాల్గొన్నారు.

డ్రిల్ చేస్తున్న ఎన్‌సిసి కేడేట్లు

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-దగదర్తి

మాట్లాడుతున్న తహాశీల్దారు కృష్ణ

మండలంలో నెలకొని ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తహాశీల్దార్ పి కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ పక్కగా రిజిస్టర్ డాక్యుమెంట్ ఉండి 1బిలో నోషనల్ ఖాతా నంబరు కలిగిన వాటిని తండ్రుల నుంచి కొడుకులకు వారసత్వం కింద సంక్రమించిన పొలాలకు సంబంధించి సంబంధిత రికార్డులను రైతులను దగ్గర నుంచి సేకరించాలని సూచించారు. వీటిని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి వారి ఆదేశానుసారం పరిష్కార ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం భూమి సాగు చేసుకుంటూ పట్టా ఇవ్వకుండా ఉన్న వారు సంబంధిత భూములు పంపిణీకి అభ్యంతరం లేకుండా ఉన్నట్లయితే సాగుదారులు అర్హత కలిగిన వారు అయితే రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నట్లయితే వారి దరఖాస్తులను పరిశీలనకు పంపి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఈ కెవైసి చేయించుకోవాలని అలా చేయించుకుంటే రేషన్ కార్డులలో నుండి వారి పేరు తొలగించబడుతుంద న్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. సంబంధిత సచివాలయాల్లో ఈ ప్రక్రియ జరుగుతుందని త్వరలోనే ఆఖరి గడువు ముగుస్తున్నందున ప్రతిఒక్కరూ ఈ కెవైసి చేయించుకుని రేషన్ కార్డులను కొనసాగించుకోవాలన్నారు. జిఒఎంఎస్ 30 ప్రకారం ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టుకొని నివాసముంటున్న కుటుంబాలు పట్టాలు మంజూరు కానీ వాటికి అర్హత కలిగిన వారికి పట్టాలను మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. విడుదల చేసిందని తెలిపారు. పట్టాల మంజూరు కానీ వారు తహాశీల్దార్ కార్యాలయంలో అర్జీలు సమర్పించుకోవాలని వారు సూచించారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాలలో ఆయా రైతులు రీ సర్వేలో పాల్గొంటున్న అధికారులకు తమ వద్ద ఉన్న పత్రాలను చూపించి రీ సర్వేలో పొరబాట్లు దొరలకుండా ఉండేందుకు సహకరించాలని రైతులను కోరారు.

వృద్ధులను గౌరవిద్దాం..

ప్రజాశక్తి-కావలి

సమాజం లో వయో వృద్ధుల సంరక్షణ, పోషణ సామాజక భాధ్యత అని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాల కొండారెడ్డి కోరారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ వయో వృద్ధులను గౌరవించి వారి అనుభవాలను, విజ్ఞానాన్ని సమాజానికి అందించాల్సిన భాధ్యత మనపై ఉందన్నారు. వృద్ధుల పోషణ, సంరక్షణ కోసం 2007లో కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చామన్నారు. వృద్ధులను నిర్లక్ష్యం చేసి నిరాదరణకు గురి చేస్తే వారికి మూడు నెలలు జైలు లేదా రూ.5వేలు జరిమానా విధిస్తారని తెలిపారు. నిరాదరణకు గురైన వృద్ధులు లోక్ అదాలత్ ద్వారా ఉచ్చిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు పొంది రక్షణ పొందాలని కోరారు. బిడ్డలు తల్లిదండ్రులును వృద్ధులను గౌరవించి ఆదరించాలని కోరారు.

మంత్రి ఆనంకు ఘనస్వాగం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మంత్రి ఆనంకు స్వాగతం పలుకున్న దృశ్యం

రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కు మండలంలోని హసనాపురం గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. హసనాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం కు మహిళలు హారతి ఇచ్చారు. అలాగే పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి బొకేలను అందజేశారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు మంత్రి ఆనంను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, మండల టిడిపి నాయకులు అబ్బూరి రమేష్ నాయుడు, కాటంరెడ్డి నర్సింహారెడ్డి పులిమి సుధాకర్ రెడ్డి ఏలూరి మాల్యాద్రి నాయుడు మాధవరెడ్డి పైడి శ్రీనివాసులు వెంకటేశ్వర్లు బిజెపి మండల అధ్యక్షుడు చెంచు రెడ్డి, సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాసులు, సంఘం మండల నాయకులు పెట్రోల్ బంక్ నిర్వాహకులు వెంగల్ రెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవార్డులు ప్రదానం

ప్రజాశక్తి-కావలి

విద్యార్థినికి ప్రతిభాపురస్కారం అందజేస్తున్న దృశ్యం

కావలి మండల ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో ఆదివారం సంఘం అధ్యక్షులు "తటవర్తి రమేష్ ఆయన సతీమణి శిరీష" ఆధ్వర్యంలో పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు (580పైబడిన) సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి అన్నదాత "ప్రాసమణి" పాల్గొని టెన్త్, ఇంటర్ 20మంది విద్యార్థులకు శాలువాలు కప్పి, షీల్డ్‌లను, గిఫ్టులు అందజేసి సన్మానించారు. తటవర్తి రమేష్ ఆర్యవైశ్యలకు చేస్తున్న సేవలు గురించి కొనియాడారు. ఆర్థిక స్థోమత లేని పేద ఆర్యవైశ్య విద్యార్థుల ఉన్నత చదువుల కోసం అండగా ఉంటామని తట వర్తి రమేష్ అన్నారు. ప్రతిఒక్క ఆర్యవైశ్య విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలి,ఆర్యవైశ్యలు పేరు నిలబెట్టాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నేతలు ఒరుగంటి రామకృష్ణ, ఒరుగంటి సురేష్, వేముల సునీల్, మంచిగంటి మురళి, గాధంశెట్టి మధు, కోట రమేష్, చెన్న కొండలరావు, సోమిశెట్టి ఉమ, సందీప్, గాధంశెట్టి వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.